గురువారం THURSDAY
8.5.2025
హైదరాబాద్ HYDERABAD
పేజీలు: 12+4 Pages: 12+4
సంపుటి (Volume): 14 సంచిక (Issue): 333
వెల (Price) రూ.6.50

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక
PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

గురువారం, సూర్యోదయం: 5-47, సూర్యాస్తమయం: 6-38. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి పగలు 12-29 వరకు, తదుపరి ద్వాదశి. నక్షత్రం: ఉత్తరఫల్గుణి రాత్రి 9-07 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 1-48 నుంచి పగలు 3-25 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-04 నుంచి ఉదయం 10-55 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-12 నుంచి సాయంత్రం 4-03 వరకు. అమృతకాలం: పగలు 1-03 నుంచి పగలు 2-50 వరకు.






దాడి వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న నేవీ కమాండర్ వ్యోమికాసింగ్, ఆర్మీ కర్నల్ సోఫియా ఖురేషీ

# పరాక్రమ సిందూరం

## 'పహల్గాం'కు ప్రతీకారం

అసువులు బాసిన బిడ్డల కోసం
అమ్మ భారతి అగ్నివర్షం..
ఈ పరాక్రమ సిందూరం!

ఆరని చిచ్చుకు ఆజ్యం పోసిన
అసురగణంపై రౌద్రనేత్రం.. ఈ సశస్త్ర సిందూరం!

నెత్తుటి గాయం మరువలేదని
బదులిచ్చిన బందూకం.. ఈ ఆపరేషన్ సిందూరం!

### పాక్ ఉగ్రమూకలపై నిప్పులు కురిపించిన భారత సైన్యం

**9 ఉగ్రస్థావరాలు నేలమట్టం.. 80 మంది టెర్రరిస్టుల హతం**

**మంగళవారం అర్ధరాత్రి తర్వాత 'ఆపరేషన్ సిందూర్' క్షిపణుల మెరుపు దాడి**

**సరిహద్దు నుంచి 90 కిలోమీటర్లు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి మరీ బద్లా**

**25 నిమిషాల్లో 24 స్ట్రైక్స్..1971 తర్వాత త్రివిధ దళాల సంయుక్త ఆపరేషన్**


బహావల్‌పూర్‌లో ధ్వంసమైన జైషే కార్యాలయం




- కకావికలమైన టెర్రరిస్టు క్యాంపులు.. ఉక్కిరిబిక్కిరైన పాకిస్థాన్ ప్రభుత్వం
- ముష్కరులకు సరైన గుణపాఠం.. పహల్గాం మృతుల కుటుంబాల హర్షం
- భారత సైన్యం ధైర్యసాహసాలకు జేజేలు.. పలుచోట్ల జనం సంబురాలు
- సైనిక దాడిపై ప్రపంచ దేశాలతో సంప్రదింపులు.. దౌత్యచర్చల్లో 'ఢిల్లీ' బిజీ
- దేశవ్యాప్తంగా హైఅలర్ట్.. 'ఆపరేషన్ అభ్యాస్' పేరిట మాక్‌డ్రిల్ సక్సెస్

సిందూరం.. నుదుటన దిద్దితే తిలకం!
పాపిట పెడితే.. సౌభాగ్యం!
అదే 'సిందూరం' ఇండియన్ ఆర్మీ
దిద్దుకుంటే అది వీరతిలకం!

భారత సేన పరాక్రమ కాళిక అయ్యింది. పహల్గాంలో ఏప్రిల్ 22న 26మందిని ఊచ కోత కోసిన ఉగ్రమూకల వెన్నువిరిచింది. సరిగ్గా 15 రోజులకు బద్లా తీర్చుకున్నది. మంగళవారం నడిరాత్రి తర్వాత మెరుపుదాడితో భారత్ ఆటం కవాదుల అంతుచూసింది. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ క్షిపణులతో విరుచుకుపడింది. ఉగ్ర సామ్రాజ్యపు ఆయువుపట్టు మీద చావుదెబ్బ కొట్టింది. పాక్ పీచమణిచింది. పహల్గాంలో ఆడ బిడ్డలు కోల్పోయిన మాంగల్యానికి.. ఉగ్రవాదుల రుధిరధారల మధ్య తీర్చుకున్న ఈ ప్రతీకారానికి పెట్టిన పేరు 'ఆపరేషన్ సిందూర్'!

ఉన్మాదుల దాడి మహిళలకు కన్నీళ్లను మిగిల్చితే.. దానికి అదే నారీశక్తితో భారత్ బదులిచ్చింది. సశస్త్ర బలగాల మీడియా బ్రీఫింగ్‌కు మహిళా సైనికాధికారులే నేతృత్వం వహించడం 'ఆపరేషన్ సిందూర్'ను మరింత సార్థకం చేసింది. ఉగ్రమూకల్ని సైన్యం ఎలా మట్టుబెట్టిందో ఆర్మీ కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికాసింగ్ మీడియాకు వివరి స్తుంటే సైనిక దుస్తుల్లోని 'ఆదిపరా శక్తులు'గా కనిపించారు. సైన్యం సాహసానికి దేశం జేజేలు పలి కింది. సంఘీభావ సందేశాలతో మాధ్యమాలన్నీ హోరెత్తాయి.

అయితే కథ ముగియలేదు.. సరిహద్దు వెంబడి కవ్వింపులు ఆగలేదు..
సహనం నశిస్తే సమరానికైనా సిద్ధమేనంటున్నది భారత్

**పిక్చర్ అభీ బాకీ హై!**

కథనాలు లోపలి పేజీల్లో



## గర్వించదగ్గ క్షణమిది

భద్రతా దళాల చర్యపై ప్రధాని ప్రశంసలు
రాష్ట్రపతితో భేటీ..క్యాబినెట్ సమావేశం
ఆపరేషన్ సిందూర్‌పై మోదీ వివరణ
ధోవల్, రాజ్‌నాథ్‌తోనూ వేర్వేరుగా సమావేశం
నేపాల్, పాక్ సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, డీజీపీలతో అమిత్‌షా మంతనాలు



ఎల్వోసీ వెంట కాల్పులకు
## తెగబడ్డ పాక్ రేంజర్లు
**15 మంది పౌరుల మృతి**

## 'ఆపరేషన్ సిందూర్' సరైన పేరు



ఉగ్రవాదాన్ని అంతం చేయాలన్న లక్ష్యంతోనే నా భర్త ఆర్మీలో చేరారు. ఆయన లేకపోయినా ఆ స్ఫూర్తి ఉన్నది. అమాయకులను బలిగొన్న వారికి పడిన శిక్షను చూసి ఆయన ఆత్మ శాంతించి ఉంటుంది. ఆపరేషన్ సిందూర్ పేరు సరిగ్గా సరిపోయింది.

**-హిమాన్షీ, నేవీ అధికారి వినయ్ నర్వాల్ సతీమణి**

## ఉగ్రవాదం అంతం కావాల్సిందే



ఉగ్రవాదం, ఉన్మాదం ఏ రూపంలో ఉన్నా ఏ దేశంలో ఉన్నా ప్రపంచ మానవాళికి నష్టమే
భారత సైనిక పాటవానికి భారతీయుడిగా గర్విస్తున్నా
బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్







# దుమ్మురేపిన రాఫెల్

పాక్ వెన్నులో వణుకు పుట్టించిన 'ఆపరేషన్ సిందూర్'
తొలిసారి ఫ్రెంచ్ మేడ్ ఫైటర్‌జెట్ల వినియోగం
దాయాది ఆర్మీ తేరుకునేలోపే అంతా గాయబ్
త్రివిధ దళాల ఆపరేషన్ జరిగిన తీరు 'అబ్బురమే'

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 7 (నమస్తే తెలంగాణ): నిశిరాత్రి ఏవో రయ్యి మంటూ వస్తున్నట్టు రాడార్‌లో అలర్ట్ మెసేజీ. ఏమైందోనని చూస్తే.. కొన్ని డ్రోన్లు ఎదురుగా వస్తున్నాయి. వాటి సంగతేంటో చూద్దామని ట్రాకింగ్ వ్యవస్థను వాటి మీదకు మళ్లించారు. అలా రాడార్‌తో సహా వాళ్ల దృష్టి అటు వైపునకు మళ్లిందో లేదో ఇటు నుంచి కొన్ని యుద్ధ విమానాలు మూకుమ్మడిగా ఎటాక్ ప్రారంభించాయి. లిప్తపాటులో క్షిపణి ప్రయోగాలు, బాంబుల మోత. అయ్యయ్యో.. ఏమైందోనని వాళ్లు తేరుకొన్నారో లేదో.. అంతకు ముందు ఉరికివచ్చిన డ్రోన్లు క్లిక్‌మంటూ ఫొటోలు, వీడియో రికార్డింగులు. ప్రతిదాడికి సిద్ధమవుదామనుకొంటుండగానే ఇటు విమానాలు గాయబ్.. అటు డ్రోన్లు మటుమాయం. ఇదేదో హాలీవుడ్ థ్రిల్లర్ మూవీ అనుకొంటే పొరపాటే. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత త్రివిధ దళాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఇలాగే › 5వ పేజీలో



## మసూద్ అజహర్‌కు చావుదెబ్బ

10 మంది కుటుంబ సభ్యులు హతం › 4

నలుగురు సన్నిహితులు కూడా



## 26 మంది నక్సల్స్ మృతి

కర్రెగుట్టల్లో ఎదురుకాల్పులు › 9
మృతుల్లో పార్టీ అగ్ర నాయకుడు?

## ఉద్యోగులను వేరుచేసే కుట్రలొద్దు › 7

**డిమాండ్ల సాధనకు అండగా ఉంటాం**
**ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తాం**
**ఉద్యోగులను అవమానించడం సరికాదు**
**సర్కారుపై బీఆర్ఎస్ నేతల మండిపాటు**

ఫార్మా భూములపై సర్కారు ధిక్కరణ

## హైకోర్టు సీరియస్

**స్టే ఉండగా ఫార్మా భూముల్లో అధికారుల సర్వే**
**ఉపాధి కోల్పోయామంటూ హైకోర్టుకు కూలీలు**
**అధికారుల తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం**
**కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌కు షోకాజ్ నోటీసు**
**నాలుగు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశం**

రంగారెడ్డి, యాచారం, మే 7: రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని ఫార్మా బాధిత గ్రామాల్లో కోర్టు స్టే ఉన్నప్పటికీ అక్కడి భూములను ప్రభుత్వాధికారులు సర్వే చేసి, ఫెన్సింగ్ వేయడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. అధికారులు కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ షోకాజ్ నోటీసులు జారీచేసింది. మీపై చర్యలు ఎందుకు తీసుకోకూడదో కోర్టుకు వచ్చి చెప్పాలని ఆదేశించింది. యాచారం మండలంలోని మేడిపల్లి, › 10వ పేజీలో



## అందాల పోటీలపై సందిగ్ధత!

- 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో కమ్ముకున్న యుద్ధ మేఘాలు
- భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో 200 విమాన సర్వీసులు రద్దు › 10
- ఇప్పటి వరకు 88 దేశాల భామలే హైదరాబాద్ వచ్చినట్టు అంచనా
- మిగతావారి రాకపై అనుమానాలు
- షెడ్యూల్ మార్చా? కొనసాగింపా?
- నేడు నిర్ణయం ప్రకటించే అవకాశం